క్లుప్తంగా

వినాయక లడ్డు రూ.85,001



వేలం పాటలో లడ్డు దక్కించుకున్న భక్తులు

కురుపాం: మండలంలోని తూర్పుముఠా ప్రాంతమైన మొండెంఖల్ గిరిజన గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయకుని మహోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన 15 కేజీల వరసిద్ధి వినాయకుని లడ్డు వేలం పాటను గురువారం రాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు. పోటా పోటీగా జరిగిన వేలం పాటలో మొండెంఖల్ గ్రామానికి చెందిన జగపతి జ్యోతి, ఝాన్సీ, ఊన్న శ్రీదేవి, ఇంటికుప్పల అరుణజ్యోతి, ఆనిమి ఇందిరాకుమారి, గుడారి విధ్యారాణిలు రూ.85001 లకు వేలం పాటలో కైవసం చేసుకున్నారు. గ్రామ సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో దక్కించుకున్న వారికి అందజేసారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొమరాడ: మండలంలోని గంగారేగువలస సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని సంబంధిత శాఖ ఏఈ జి.వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరాఫరాలో భాగంగా మెయింటెనెన్స్ పనులు చేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

గడువు పెంపు

గరుగుబిల్లి: ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి, ఇంటర్ మీడియెట్‌లో చేరేందుకు ఫీజు గడువును పెంచినట్టు విద్యా పీఠం మండల కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్‌మీడియెట్‌లో ప్రవేశానికి అపరాధ రుసుంతో చెల్లించేందుకు ప్రభుత్వం గడువును పెంచిందన్నారు. ఆశక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు కోర్డినేటర్ 89853 85367 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

జీపీఎస్‌పై పునరాలోచన చేయాలి

పాలకొండ రూరల్: సీపీఎస్ స్థానంలో అమలు చేయదలచిన జీపీఎస్‌ను ప్రభుత్వం రద్దు చేసి, పునరాలోచన చేయాలని ఏపీసీపీఎస్‌ఈఏ కోరింది. ఎంఈఓ కార్యాలయం వద్ద తమ మిత్ర సంఘాలైన ఏపీటీఎఫ్, యూటీఎఫ్, పీఆర్‌టీయూ సభ్యులు జీపీఎస్‌కు వ్యతిరేకంగా శుక్రవారం నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జోనల్ కన్వీనర్ కె.అప్పలనాయుడు జీపీఎస్ అమలు వలన కలిగే తమ సందేహాలు వివరించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు యంత్రాంగం ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, సభ్యులు బీవీ.రమణ, ఎస్.వాసుదేవరావు, పి.హేమనికుమార్, ఉపేంద్ర, రాంబాబు, నాగరాజు, నందయ్య తదితరులు పాల్గొన్నారు.


హిందీ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డిప్యూటీ ఈఓ

సీతంపేట: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ పరిధిలోని వివిధ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయులకు శుక్రవారం వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఈఓ ఎ.లిల్లీరాణి పలు సూచనలిచ్చారు. ఇక్కడ డీఆర్‌పీలు చెప్పిన అంశాలను పాఠశాలల్లో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పీఎంఆర్‌సీ ఏఎంఓ పి.కోటిబాబు, జీసీడీఓ రాములమ్మ, సీఎంఓ చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

రామరాజు చెరువులో ఏనుగుల గుంపు



పెదమేరంగి-రామినాయుడువలస మధ్యన చెరువులో ఏనుగులు

జియ్యమ్మవలస: మండలంలోని రామినాయుడువలస, పెదమేరంగి గ్రామాల మధ్యన గల రామరాజు చెరువులో ఏనుగుల గుంపు మూడు రోజులుగా తిష్ఠ వేసింది. రాత్రి సమయాన గ్రామాలలోకి వచ్చి దొరికిన వస్తువులు చిందరవందర చేస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పగలంతా చెరువులో ఉండి రాత్రి సమయాన గ్రామాలలోకి చొచ్చుకు రావడంతో భయాందోళన చెందుతున్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యంగా 'ఆరోగ్య సురక్ష'

- నేటి నుంచి వైద్య శిబిరాలు
- విస్తృతంగా అందనున్న వైద్య సేవలు

భామిని: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించనున్న వైద్య శిబిరాలు పక్కాగా సేవలు అందించనున్నాయని, ప్రజలు వినియోగించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వి జయపార్వతి అన్నారు. మండలంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రత్యేక వైద్య శిబిరాలకు సమీక్షించారు. తహసీల్దార్ నీలాపు అప్పారావు, ఈఓపీఆర్‌డీ జి.కృష్ణారావు, వైద్యాధికారులు ఎన్.ఫణికుమార్, కొత్తపల్లి రవీంద్ర, కార్యదర్శి ఆరిక నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సద్వినియోగపర్చుకోవాలి

పాలకొండ రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి అన్నారు. మండలంలోని లుంబూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ఏర్పాట్లును శుక్రవారం పరిశీలించారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకూ ఈ శిబిరం పాఠశాలలో కొనసాగుతుందన్నారు. నలుగురు



పాలకొండ రూరల్: సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ ఉమామహేశ్వరి

వైద్యుల పర్యవేక్షణలో ప్రజలకు వైద్య సేవలు అందించనున్నట్టు వివరించారు. సర్పంచ్ టి.ఉపేంద్ర కుమార్, వైద్యాధికారి వి.కమల్‌నాథ్, కార్యదర్శి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్ విడుదల

సీతంపేట: మండలంలోని దారపాడులో జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి సంబంధించిన బ్రోచర్‌ను ఎంపీడీఓ కె.సత్యం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయపార్వతీ శుక్రవారం విడుదల చేశారు. శనివారం నుంచి ప్రారంభం కానున్న ప్రోగ్రాంను రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

3నుండి జేఏఎస్ కార్యక్రమం

గరుగుబిల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష(జేఏఎస్) కార్యక్రమం అక్టోబర్ 3నుండి రెండు టీంల ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఈఓపీఆర్‌డీ ఎల్.గోపాలరావు అన్నారు. శుక్రవారం మండలంలోని గొట్టివలస, చినగుడబ గ్రామాలలో జేఏఎస్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు పీఏ ప్రియాంక, కార్యదర్శి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



గరుగుబిల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఈఓపీఆర్‌డీ గోపాలరావు



సీతంపేట: బ్రోచర్ విడుదల చేస్తున్న ఎంపీడీఓ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తదితరులు



భామిని: సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయపార్వతి

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

వీరఘట్టం: స్థానిక సెగిడివీధిలో ఉన్న ఆర్‌సీఎం హైస్కూల్ వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ చందక సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. శిబిరంలో నలుగురు స్పెషలిస్టు వైద్యులు పాల్గొంటారని తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్న శిబిరంలో సచివాలయం-3 పరిధిలో ఉన్న వారంతా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుండి జేఏఎస్

జియ్యమ్మవలస: మండలంలోని టీకేజమ్ములో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. అధికారులంతా హాజరు కావాలని కోరారు.

పైనాపిల్‌లో మార్షెస్ వెరైటీ మేలు

సీతంపేట: వచ్చే ఏడాది నుంచి సీతంపేట ఏజెన్సీలో పైనాపిల్‌లో మార్షెస్ అనే వెరైటీని గిరిజన రైతులకు పరిచయం చేయనున్నామని ప్రాజెక్టు హార్టీకల్చర్ ఆఫీసర్ గణేష్ తెలిపారు. మండలంలోని నౌగూడ గ్రామం సమీపంలో మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ 7వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సన్మానించారు. ఏడాది పొడవునా పంటను అందించే ఈ అనాసపనస రకం వలన రైతులకు ఆదాయాలు మెరుగౌతాయన్నారు. గ్రామాల్లో ఈ పంటను వేసుకునే వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. ఇప్పుడు పండిస్తున్న సింహాచలం వెరైటీ వలన ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. విస్తతంగా మన్యంలో పండినప్పటికీ



రైతులను సత్కరిస్తున్న అధికారులు

తినడానికి తప్ప జ్యూస్‌లకు, ఇతర ఉప ఉత్పత్తులకు పనికిరాదన్నారు. మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ సీఈఓ బి.శంకరరావు మాట్లాడుతూ 2017లో ఈ కంపెనీ ఏర్పాటు చేసి పైనాపిల్, పసుపు, కొండచీపుర్లు, చిరుధాన్యాల పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. వస్తు విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నీలవేణి మాట్లాడుతూ రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నత్రజనిని ఇచ్చే జీవన ఎరువుల వాడకం పెంచాలన్నారు. ద్రవ, ఘన జీవామృతాలు వాడాలన్నారు. కార్యక్రమంలో హార్టీకల్చర్ ఆఫీసర్ పేడాడ జయశ్రీ, గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ సునీత, వనమిత్ర సీఈఓ పద్మ, మాతోట వనసహజ ఎఫ్‌పీసీ సీఈఓ రవి తదితరులు పాల్గొన్నారు.

రబీలో రాగి సాగుకు ప్రాధాన్యత : ఏఓ

బాడంగి: వచ్చే రబీ సీజన్‌లో రాగి పంట సాగుకు అధిక ప్రాధాన్యతనిస్తామని మండల వ్యవసాయాధికారి కె.శిరీష అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ మిలియన్ ఏడాదిగా ప్రభుత్వం చిరుధాన్యాల సాగుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నందున రైతులను రాగి పంట సాగుకు సమాయత్తం చేస్తామన్నారు. ఈ ఏడాది వరితో పాటు రాగి పంటను కూడా సేకరించి ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు కృషి చేస్తున్నందున రైతులు ముందుకు రావాలన్నారు. రాగులు క్వింటా ధర 3వేల 540 రూపాయల వరకు మద్దతు ధర ఉన్నందున వరి సాగు కన్నా లాభదాయకమన్నారు. ప్రస్తుతం ఆర్బీకేల ద్వారా 552 మెట్రిక్ టన్నుల యూరియా, 252 టన్నుల డీఏపీ, 12టన్నుల కాంపెక్స్, 24 టన్నుల పొటాష్ తెప్పించినట్టు చెప్పారు. మండలంలో ఈ క్రాప్ నమోదు చురుకుగా జరుగుతున్నందున రైతులు విధిగా నమోదు చేసుకొని, ఈకేవైసీ ద్వారా వేలిముద్రలు వేయాలన్నారు. ఒన్‌బీ లేని వారు సంబంధిత ఆధారాలతో ఉన్న పత్రాలు సమర్పించి కూడా ఈ క్రాప్ నమాదు చేసుకోవచ్చన్నారు. ఆమెతోపాటు గొల్లాది, వీరసాగరం వీఏఏలున్నారు.

ఢిల్లీకి మండల అధికారుల బృందం

భామిని: మండల అధికారుల బృందం ఢిల్లీకి బయలుదేరి వెళ్లింది. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి పర్యవేక్షణలో డీఎల్‌పీఓ బలివాడ సత్యనారాయణ సారథ్యంలో గురువారం రాత్రి వెళ్లారు. శనివారం ఢిల్లీలో జరిగే నీటి అయోగ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా ఆవిష్కరించనున్న సంకల్ప సప్తహా కార్యక్రమంలో పాల్గొంటారు. బృందంలో డీఎల్‌పీఓ బి.సత్యనారాయణ, భామిని ఎంపీడీఓ జి.చంద్రరావు, బురుజోల, బాలేరు, పసుకుడి సర్పంచ్‌లు మడపాన కేశవ, జామి ప్రభాకర్, బి.భార్గవ నాయుడు, కీసర, సతివాడ, మణిగ కార్యదర్శులు ఎం.మహేంద్రకుమార్, జి.గౌరీశంకర్, గొర్లె చిన్నబాబు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నీతి అయోగ్ నిర్వహిస్తున్న ఆకాంక్ష మండలం(ఏస్పిరేషన్ బ్లాక్) ప్రోగ్రాంలో భామిని మండలం ఎంపికైన విషయం విదితమే. మూడు జిల్లాల పరిధిలో భామిని మండలం ఆకాంక్ష మండలంగా ప్రభుత్వం గుర్తించింది.



డీఎల్‌పీఓ ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలుదేరిన అధికారుల బృందం

నేడు భామినిలో ఆకాంక్ష ప్రదర్శన

నీతి అయోగ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలో ఆవిష్కరించనున్న సంకల్ప సప్తహా కార్యక్రమాన్ని భామిని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ప్రదర్శించనున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గూగుల్ మీట్‌లో వీడియో ద్వారా ప్రదర్శనకు ఏర్పాట్లు చేసినట్లు ఈఓఆర్‌డీ జి.కృష్ణారావు తెలిపారు.

ఆధార్ సీడింగ్ చేయించాలి



సిబ్బంది సమావేశంలో సూచనలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ రామచంద్రరావు

- డీఆర్‌డీఏ పీడీ రామచంద్రరావు

పాలకొండ రూరల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్‌కార్డుల పొందిన ప్రతి ఒక్కరికి ఆధార్ సీడింగ్ చేయించాలని డీఆర్‌డీఏ పీడీ కె.రామచంద్రరావు అన్నారు. పాలకొండ ఉపాధి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. ప్రస్తుత ఏడాదిలో చేపట్టిన ఉపాధి పనుల తాజా స్థితిగతులు, వేతనాల చెల్లింపులు తదితర వివరాలను ఏపీఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్‌లో వరి సేద్యానికి దూరంగా ఉన్న గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పనుల కల్పనకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. 2024 ఏడాదిలో చేపట్టనున్న ఉపాధి పనులకుగాను ముందస్తుగా గ్రామ సభలు నిర్వహించి సంబంధిత వివరాల నమోదుపై క్షేత్ర స్థాయిలో కసరత్తు చేపట్టాలన్నారు. వేలి ముద్రలు సక్రమంగా నమోదు కాకపోవటంతో వేతనాలు పొందేందుకు ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి, సంపూర్ణ సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట ఏపీడీ శ్రీహరి, ఏపీఎంలు ఈశ్వరమ్మ, కృష్ణారావు, సత్యంనాయుడు, తులసీదాసు, సాగర్, బాబురావు, క్షేత్ర స్థాయి సిబ్బంది ఉన్నారు.

అసత్య ప్రచారం మానుకోవాలి

గుమ్మలక్ష్మీపురం: టీడీపీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు అన్నారు. మండలంలోని కప్పకల్లు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీలో చేరినట్లు పత్రికల్లోనూ, 120 కుటుంబాలు టీడీపీలో చేరినట్లు సోషల్ మీడియాలోనూ చేస్తున్న ప్రచారాలపై గిరిబాబు శుక్రవారం స్పందించారు. కప్పకల్లు గ్రామంలో మొత్తం 32 కుటుంబాలు మాత్రమే ఉండగా 50 కుటుంబాలు చేరాయని, 150 కుటుంబాలు చేరాయని టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.

రావివలసలో అన్న సమారాధన



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

గరుగుబిల్లి: మండలంలోని రావివలసలో వినాయకచవితి నవరాత్రి మహోత్సవంలో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో శ్రీరామ యువసేన, హెల్ప్ రైడర్స్ ఆధ్వర్యంలో స్థానికుల ప్రోత్సాహంతో వినాయచవితి వేడుకలను నిర్వహించారు. శుక్రవారం వినాయక మండపం సమీపంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు వితరణ



విద్యార్థులకు స్టీల్‌ప్లేట్లు అందజేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

గుమ్మలక్ష్మీపురం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి, ప్రస్తుత కెనరా బ్యాంకు మేనేజర్ దినేష్ కుమార్ ప్లేట్లను వితరణ చేశారు. ఈ మేరకు శుక్రవారం వాటిని విద్యార్థులందరికీ అందజేసిన ప్రధానోపాధ్యాయుడు బి.భీముడు మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని, తన వంతు సాయంగా విద్యార్థులకు స్టీల్‌ప్లేట్లను వితరణగా ఇచ్చిన దినేష్ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకాంక్షలు బయటపడాలి

భామిని: కేంద్రంలోని నీతి అయోగ్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఏస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమాల్లో ప్రజల ఆకాంక్షలు బయట పడాలని గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ మంగవేణి, డిప్యూటీ ఈఓలు లిల్లీరాణి, విజయకుమారి అన్నారు. భామిని ఎంఈఓలు ఎ.శ్రీనివాస్, వి.భాస్కరరావుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన హెచ్‌ఎంల సమావేశంలో మాట్లాడారు. నీతి అయోగ్ ఆకాంక్షత కార్యక్రమంపై చర్చించారు. 7వ తేదీన విద్యా సంకల్ప పేరున ప్రతీ పాఠశాలలో కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల ఆకాంక్షలు బయట పెట్టాలన్నారు. స్కూల్స్‌లో నిర్వహించే ప్రోగ్రాంల నివేదికలు సమర్పించాలన్నారు. సీఆర్‌పీలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీడీ మంగవేణి

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

గుమ్మలక్ష్మీపురం: ప్రకృతి వ్యవసాయంతో రైతులందరికీ ప్రయోజనం చేకూరుతుందని ఏపీసీఎన్‌ఎఫ్ గుమ్మలక్ష్మీపురం క్లస్టర్ కో ఆర్డినేటర్ భూషణరావు అన్నారు. మండల కేంద్రంలోని కొండవీధికి చెందిన మహిళా సంఘాల సభ్యులకు ప్రకృతి వ్యవసాయ విధానాలు, స్వతహాగా తయారు చేసుకొనే ఎరువుల గూర్చి శుక్రవారం అవగాహన కల్పించారు. రసాయన ఎరువులతో సాగు చేసిన పంటల కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన పంటలకు మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉంటుందన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన పంటలు ఆరోగ్యకరమన్నారు. మహిళలంతా ఈ విధానంలో పంటల సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నాటక పోటీలు

జియ్యమ్మవలస: మండలంలోని పెదమేరంగి కూడలిలో ఉన్న సత్యకైలాస్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో శనివారం నుండి మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల నాటక పోటీలు నిర్వహించనున్నట్టు మేరంగి నాటక పోటీల అధ్యక్షుడు రౌతు వాసుదేవరావు తెలిపారు. రోజుకు మూడు నాటిక పోటీలు ఉంటాయని, మంచి ప్రాచుర్యం పొందిన నాటికలు ప్రదర్శించనున్నట్టు పేర్కొన్నారు. నాటకాలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

సీతంపేటలో భారీ వర్షం

సీతంపేట: సీతంపేటలో భారీ వర్షం కురిసింది. శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. మధ్యాహ్నం వరకు వేసవి వలే అధిక ఉష్ణోగ్రత నమోదై సాయంత్రం ఒక్కసారిగా వర్షం కురియడంతో వాతావరణం చల్లబడింది.

వీరఘట్టం: పాలకొండ నుంచి వీరఘట్టం మధ్యలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో పాటు భారీ ఈదురుగాలులు వీయడంతో పాలకొండ నుంచి వీరఘట్టం మధ్యలో ఉన్న విద్యుత్ ప్రధాన లైను బ్రేక్‌డౌన్‌కు గురైంది. తలవరం, నవగాం మధ్యలో నాలుగు భారీ చెట్లు విద్యుత్ లైన్‌లపై పడడంతో తీవ్ర విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వీరఘట్టం మండలంతో పాటు పాలకొండ మండలంలోని నవగాం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నాలుగు గంటల సమయం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ లైన్లు బ్రేక్‌డౌన్ కావడంతో పాలకొండ ఏడీఈ చక్రవర్తి ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో సిబ్బంది లైన్లపై పడిన చెట్లను తొలగించారు. తెగిపడిన విద్యుత్ తీగలను సరి చేశారు.



చెట్లు కొమ్మలు తొలగిస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది

32 మందిపై కేసులు

వీరఘట్టం: మండలంలోని నడిమికెల్ల గ్రామానికి చెందిన 32 మందిపై శుక్రవారం కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎంవి.రమణ తెలిపారు. ఈ నెల 27న గ్రామంలో జరిగిన వినాయక నిమజ్జన మహోత్సవంలో రెండు గ్రూపుల మధ్య జరిగిన కొట్లాటలో ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేశామన్నారు. గ్రామానికి చెందిన డోకల శ్రీనివాసరావుతో పాటు మరో 15 మందిపై అలాగే మరో వర్గానికి చెందిన ముద్ద వెంకటరమణతో పాటు మరో 15 మందిపై కేసులు నమోదు చేసామని ఎస్ఐ తెలిపారు.

కేజీబీవీ విద్యార్థుల మేరా మట్టి - మేరా దేశ్ ర్యాలీ



కురుపాం: మండల కేంద్రంలో కేజీబీవీ విద్యార్థులు ర్యాలీ



భామిని: డిప్యూటీ ఈఓ లిల్లీరాణికి కుంభం అందిస్తున్న గురుకుల విద్యార్థులు, సిబ్బంది

కురుపాం: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారిణి కిరణ్ కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులతో మేరా మట్టి - మేరా దేశ్ కార్యక్రమం ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశ నాయకుల చిత్రపటాలను చేతపట్టుకొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, జై జవాన్ - జై కిసాన్ అంటూ నినాదాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ ర్యాలీలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్ణకుంభం అందజేత

భామిని: భామిని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులు శుక్రవారం మేరా మట్టి - మేరా దేశ్ కార్యక్రమం క్రింద దేశం గొప్పతనం, భరతమాత ప్రాముఖ్యతను వివరిస్తూ సేకరించిన వివిధ రకాల మట్టిని వేసిన పూర్ణకుంభంతో ప్రదర్శన చేపట్టారు. అనంతరం ప్రిన్సిపాల్ కె.విజయనిర్మల ఆధ్వర్యంలో సేకరించిన మట్టి పూర్ణకుంభంను డిప్యూటీ ఈఓ లిల్లీరాణికి అందించారు. ఎంఈఓలు ఏ.శ్రీనివాస్, వి.భాస్కరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ భక్తిని పెంపొదించుకోవాలి...

వీరఘట్టం: విద్యార్థి దశ నుండే ప్రతీ ఒక్కరిలో దేశ భక్తి పెంపొందాలని తలవరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఉప్పాడ అప్పారావు అన్నారు. పాఠశాలలో శుక్రవారం జరిగిన మేరా మట్టి - మేరా దేశ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశం పట్ల ప్రేమ కలిగి ఉండాలని, అమరుల త్యాగాలను మననం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం భారత జాతీయ పతాకానికి అందరూ సెల్యూట్ చేసారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వీరఘట్టం: స్వాతంత్ర్య సమరయోధులకు సలాం చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు